# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి.. ఆత్మగౌరవం

- ఇతర గుర్తులు నమ్ముకున్న నేత కావాలా.. ప్రజా సేవకుడు కావాలా?
- ఆలోచించి ఆత్మగౌరవ ప్రతీకకు బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి
- అభివృద్ధి చూసి ఓటెయ్యాలి
- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- గరిడేపల్లి మండలంలో విస్తృత ప్రచారం

గరిడేపల్లి, నవంబర్ 16 : ఎన్నికలొస్తే వచ్చి ఇతర గుర్తులు తెప్పించుకుని వాటినే నమ్ముకున్న ఉత్తమ్ కావాలా..? అర్ధరాత్రి అయినా అందుబాటులో ఉండే సేవకుడు కావాలో నియోజకవర్గ ప్రజలు ఆలోచించుకోవాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు. మండలంలోని అప్పన్నపేట, రామచంద్రాపురం, మల్లయ్యగూడెం, కోదండరామాపురం, ఎల్‌బీనగర్, అబ్బిరెడ్డిగూడెం, లక్ష్మీపురం, సర్వారం, కొండాయిగూడెం, గానుగుబండ, గారకుంటతండా, గంగానగర్, కల్మల్‌చెర్వు, వెంకట్రామాపురం, గరిడేపల్లి, పొనుగోడు గ్రామాల్లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారాల్లో మాట్లాడారు. మన ఆత్మగౌరవం కాపాడుకునేందుకు ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను తప్పక గెలిపించాలన్నారు. తాను స్థానికుడి అయినందున నియోజకవర్గంపై పూర్తిస్థాయి అవగాహన ఉందని, ఎప్పుడు ఏం అభివృద్ధి చేయాలో తెలుసునని తెలిపారు. నియోజకవర్గంలో 70ఏండ్లలో జరుగని అభివృద్ధిని తాను కేవలం నాలుగేండ్లలో చేసి చూపానన్నారు. రైతులకు రైతుబంధు, బీమా అందించడంతో పాటు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ఘనత బీఆర్‌ఎస్‌దేనన్నారు. ఈసారి రైతులు వర్షాలు లేకపోయినా తమకున్న నీటి వనరులతో వరి సాగు చేశారన్నారు. చివరి దశలో నీరు లేక పొలాలు ఎండుతున్న తరుణంలో సాగర్ రిజర్వాయర్‌లో నీరు తక్కువ ఉన్నా సీఎం కేసీఆర్‌తో ఈ ప్రాంత రైతుల బాధలు తెలిపి సాగు నీరు ఇవ్వడంతో మంచి దిగుబడులు సాధిస్తున్నారన్నారు. ప్రస్తుతం ధాన్యానికి మంచి ధర లభిస్తున్నదన్నారు. ఉత్తమ్ దంపతులకు పదవులపై ఉన్న సోయి ప్రజల బాగోగులపై లేదన్నారు. చేసిన అభివృద్ధి పనులు చూపుతూ నియోజకవర్గంలో తాను ఓట్లు అడుగుతుంటే ఉత్తమ్ మాత్రం ఉత్తి మాటలు చెబుతూ ఓటర్లను మాయ చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రోలర్, రోటీమేకర్, ట్రాక్టర్ వంటి ఇతర గుర్తులను పెట్టించి ఉత్తమ్ గెలవాలని చూస్తున్నాడన్నారు. తాను అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా సేకు రాజకీయాలు చేస్తున్నానన్నారు. ఈ విషయాన్ని ఓటర్లు గుర్తించి కారు గుర్తును మంచిగా గమనించి ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని మరెక్కడాలేవన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తే సీఎం కేసీఆర్ మాత్రం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేశారన్నారు. నియోజకవర్గంలో యువతకు ఉద్యోగాల కల్పనకు ఇండస్ట్రీయల్ పార్క్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రచారం నేపథ్యంలో పలు గ్రామాల్లోని ఆలయాల్లో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.



గరిడేపల్లి : అబ్బిరెడ్డిగూడెం గ్రామ ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



గరిడేపల్లి : ప్రచార ర్యాలీకి స్వాగతం పలుకుతున్న ప్రజలు

### అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం ఇవ్వాలి

- కాసోజు శంకరమ్మ

సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసినందున మరోమారు అవకాశం ఇవ్వాలని అమరుడు శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ అన్నారు. గతంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా, ప్రస్తుతం ఎంపీగా ఉన్న ఉత్తమ్ ఏ పనులు చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించి అనంతరం ఢిల్లీ, హైదరాబాద్‌లో ఉండే ఉత్తమ్‌ను మళ్లీ గెలిపిస్తే మనకు మిగిలేది శూన్యమేనన్నారు. చైతన్యవంతులైన నియోజకవర్గ ప్రజలు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్న శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎన్నిక ఇన్‌చార్జి బాణోతు రమణానాయక్, నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, ఏఎం సీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, నాయకులు మాశెట్టి శ్రీహరి, మన్సూర్ అలీ, గుత్తికొండ వెంకటరమణారెడ్డి, కుక్కడపు గుర్వయ్య, ఏఎంసీ డైరెక్టర్లు పెండెం వీరయ్య, దస్తగిరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే ప్రచారానికి ఊరూరా ఘన స్వాగతం

గరిడేపల్లి మండలంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారానికి అన్ని గ్రామాల్లో ఘన స్వాగతం లభించింది. ముందుగా అప్పన్నపేట గ్రామంలో ప్రసిద్ధిగాంచిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు పట్టి, తిలకం దిద్ది గ్రామంలోకి స్వాగతం పలికారు. కొత్త అప్పన్నపేట, రామచంద్రాపురం, కోదండరామాపురం, ఎల్‌బీనగర్ గ్రామాల్లో ప్రచారం చేశారు. కోదండరామాపురంలో కొందరు మహిళలకు పింఛన్లు రావాల్సి ఉంది వాటిని వెంటనే ఇప్పించాలని కోరగా ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలవాగానే అన్ని సమస్యలు తీరుతాయని చెప్పారు. సర్వారంలో యువత అంటే చాలా ఇష్టమని వారి కోసమే స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలు, జాబ్ ట్రైనింగులు ఏర్పాటు చేస్తున్నామన గానే యువత కేరింతలు కొట్టారు. కొండాయిగూడెం, గానుగుబండలో పూల వర్షం కురిపించడంతో పాటు పటాకులు కాల్చుతూ ఘన స్వాగతం పలికారు.

# గ్రామగ్రామాన బీఆర్‌ఎస్ ప్రచారం

హుజూర్‌నగర్ : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపును కోరుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 6,7,8,10వార్డుల్లో ఎమ్మెల్యే సతీమణి రజిత ప్రచారంలో పాల్గొని ఎమ్మెల్యే సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. 23వ వార్డుకు చెందిన మొగల్ జానిపాషా అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని శానంపూడి రజిత పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్, తండు సాయిరాం, హరికృష్ణ, దొంతిరెడ్డి పద్మ, మీసాల కిరణ్, శరత్, చంద్రమౌళి, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, అట్లూరి మంజుల, అస్నానసీర్, దొంగరి మంగమ్మ, మైనార్టీ నాయకులు షఫీ పాల్గొన్నారు.

మేళ్లచెర్వు, : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూరిశెట్టి బసవయ్య, బోగాల బాలవెంకట్‌రెడ్డి నేతృత్వంలో గురువారం ముమ్మరంగా ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ మండల కేంద్రంతో పాటు రామాపురం, రేవూరు గ్రామాల్లో బూత్‌ల వారీగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పాలకవీడు : బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి కోరారు. మండలంలోని కొత్తతండా గ్రామంలో గురువారం ఆయన నియోజకవర్గ, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ సమగ్రాభివృద్ధికి తోడ్పడిన ఎమ్మెల్యే సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా డైరెక్టర్ అప్పిరెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నవీన్‌నాయక్, నియోజకవర్గ నాయకుడు ధీరావత్ రవినాయక్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు బండావత్ రామారావు, మమత, అచ్చమ్మ పాల్గొన్నారు.

మఠంపల్లి : వారంటీ లేని ఆరు గ్యారెంటీలతో వస్తున్న కాంగ్రెస్‌ను నమ్మితే చీకటి రోజులు వస్తాయని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ అన్నారు. గురువారం ఆమె ఎమ్మెల్యే సైదిరెడ్డి తల్లి సత్యవతితో కలిసి మండలంలోని కిందితండా, పైతండాలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవలందించే సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, నాయకులు నవీన్‌నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పద్మ, ఆయా తండాల సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నిరంతరం ప్రజల అభివృద్ధికి పాటు పడుతున్న బీఆర్‌ఎస్‌ను మరోమారు గెలిపించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోదరుడు శేఖర్‌రెడ్డి కోరారు. గురువారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో బీఆర్‌ఎస్ నాయులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, మత్స్యశాఖ చైర్మన్ వీరయ్య, కౌన్సిలర్లు కుంకు సులోచన, అలక సరిత, బాణోతు లలిత, బాషు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కట్టా కళావతి, నాయకులు వల్లంశెట్ల రమేశ్‌బాబు, కుంకు శ్రీను, సుందరయ్య, సైదిరెడ్డి, గిరి, చిన్న లచ్చిరెడ్డి, వెంకన్న, మహేశ్, సైదా, జానీ, సోమిరెడ్డి, రాములు, నగేశ్ పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి సతీమణి రజిత

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని వేపలసింగారం, మగ్దుగూడెం, లింగగిరి, బూరుగడ్డలో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు సలీమారంజాన్ , అన్నెం శిరీష, నాయకులు అలీ, నాగలింగం, పరశురాం, కొండారెడ్డి, ఉదయ్ భాస్కర్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



మఠంపల్లి : ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి తల్లి సత్యవతి



నేరేడుచర్ల : 15వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



పాలకవీడు : కొత్త తండా గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అంజిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు



హుజూర్‌నగర్ రూరల్ : బూరుగడ్డలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు